www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 126 — రంగారెడ్డి — బుధవారం 30 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ




## చైనా సుంకాల తగ్గింపు

- సోయాబీన్స్‌కు మాత్రం అదనంగా 10 శాతం సుంకం కొనసాగింపు



అమెరికాచైనా వాణిజ్య చర్చల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పలు వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు చైనా అంగీకరించింది. అయితే




## ఖైరతాబాద్ ఉపఎన్నిక..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల బలపరీక్ష...ముమ్మరమైన రాజకీయ పోరు!

## ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డికి ఊరట

- రూ.50 లక్షల అటాచ్‌మెంట్ ధ్రువీకరణ ఉత్తర్వులు రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్

2లో



## ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి

లారీ - ఆటో ఢీ.. మరో ఇద్దరి పరిస్థితి విషమం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మంచిర్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నస్పూర్ మండల కేంద్రంలో కూలీలతో వెళ్తున్న ఆటో రోడ్డు దాటుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది.



## విద్యుత్ బిల్లుతో ట్రాఫిక్ చలాన్లు లింక్ చేయాలా?

- పెండింగ్ చలాన్ల వసూలుపై సుప్రీంకోర్టు కీలక సూచన

: పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను వసూలు చేసేందుకు విద్యుత్ బిల్లులతో అనుసంధానం చేసే అంశాన్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. చలాన్లు చెల్లించకుండా ఉన్న వాహనదారుల నుంచి బకాయిలను వసూలు చేసేందుకు మిగతా2లో...

# అసెంబ్లీ కంటే.. జైలుకే ఎక్కువసార్లు వెళ్లా...

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్ అనేకసార్లు జైలుకు పంపారు: సీఎం రేవంత్‌రెడ్డి**



తెలంగాణ అసెంబ్లీకి వెళ్లిన దానికంటే తాను ఎక్కువసార్లు జైలుకే వెళ్లానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేకసార్లు జైలుకు పంపారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన 'ది కాన్‌క్లేవ్ 2026' కార్యక్రమంలో 'ఇండియాస్ నెక్ట్స్ చాప్టర్' అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాలు, విద్య, కేంద్రరాష్ట్ర సంబంధాలు, నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికల ప్రక్రియతో పాటు తన రాజకీయ ప్రస్థానంపై పలు అంశాలను వెల్లడించారు. **విద్యకు అత్యంత ప్రాధాన్యం** దేశ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని రేవంత్‌రెడ్డి అన్నారు.



## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు కీలక స్పష్టత

- స్థానిక రిజర్వేషన్లకు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి

స్థానికత, స్థానిక రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలో స్థానిక రిజర్వేషన్ల

# అభ్యర్థి ఎవరైనా.. గెలుపే ధ్యేయం

**ప్రతి గ్రాడ్యుయేట్‌ను ఓటరుగా నమోదు చేయించాలి: కేటీఆర్**

**ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నేతలతో సమావేశం**



హైదరాబాద్ రంగారెడ్డిమహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఎవరైనా ఆయన విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు సూచించారు. ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్‌ను ఓటరుగా నమోదు చేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. **ఓటర్ల నమోదుపై దృష్టి** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించడం ముఖ్యమని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు, మిగతా2లో...



## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి

- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ ఆందోళన.. ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద ధర్నా

కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించారు.**సీఈసీపై ఆరోపణలు** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ విషయంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, మిగతా2లో...

## కక్ష్యలోకి స్టార్‌షిప్

**స్పేస్‌ఎక్స్‌కు కీలక మైలురాయి.. 26 స్టార్‌లింక్ ఉపగ్రహాల ప్రయోగం**



సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ తొలిసారిగా భూకక్ష్యలోకి విజయవంతంగా చేరింది. అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న స్టార్‌బేస్ నుంచి చేపట్టిన 14వ ప్రయోగంలో ఈ కీలక

మిగతా2లో...

## నిరసనలకు అడ్డాగా సచివాలయం

- కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు



పరిపాలనకు కేంద్రంగా ఉండాల్సిన రాష్ట్ర సచివాలయం కాంగ్రెస్ పాలనలో నిరసనలకు వేదికగా మారడం సిగ్గుచేటని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు తమ బకాయిల కోసం సచివాలయం వద్ద ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు.ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ.. చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.పెండింగ్ బిల్లుల చెల్లింపులకు కమీషన్లు డిమాండ్ చేస్తున్నారంటూ గతంలో చేసిన ఆరోపణలను ఆయన మరోసారి ప్రస్తావించారు. కమీషన్లు ఇవ్వలేదనే కారణంతోనే బిల్లులు నిలిపివేస్తున్నారా మిగతా2లో...

# సగర జాతి కోసం గడ్డపార సత్యనారాయణ సగర చేసిన సేవలు మరువలేనివి

## - రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




**హైదరాబాద్ మన వార్త మిర్రర్ ప్రతినిధి** సగర జాతి ఐక్యత కోసం జీవితకాలం సేవ చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ గడ్డపార సత్యనారాయణ సగర అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గడ్డపార సత్యనారాయణ సగర వర్ధంతి సందర్భంగా అంజయ్య నగర్ సగర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర హాజరై సత్యనారాయణ సగర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల ఐక్యత కోసం అనేక సంవత్సరాల పాటు నిర్విరామ కృషి చేసి జాతి మనుగడ కోసం సత్యనారాయణ సగర పరితపించారని కొనియాడారు. గడ్డపార సత్యనారాయణ సగర చేసిన సేవలు గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం, యాదాద్రి సగర అన్నదాన సత్రం కమిటీ, రాష్ట్ర సగర సంఘం మరువలేమని గుర్తు చేశారు. సగర సంఘానికి ఆయన చేసిన సేవ నేటి యువతకు ఆదర్శమని తెలియజేశారు. భవిష్యత్తులో గడ్డపార సత్యనారాయణ సగర ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, అంజయ్యనగర్ సగర సంఘం సలహాదారులు గౌని మన్యంకొండ సగర, మోడల నరసింహ సగర, కొండ శ్రీనివాస్ ,మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవి సగర,కోశాధికారి మోడల రవికుమార్, ఉపాధ్యక్షులు గుంటి కృష్ణసగర, సూరరాజు సగర,చిలుక సురేష్ సగర,వేములరాజు సగర,పరుశురాం సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుక రాధా సగర,అనిత సగర,వేముల చంద్రకళ సగర,యాదమ్మ,రాణి,యువజన సంఘం గౌరవ సలహాదారులు దిండి సాయిబాబ,కేపి.వెంకటేష్ సగర,అధ్యక్షులు గౌని సత్యనారాయ సగర,ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ సగర,మహేష్ సగర,ఖాజా సగర,చందు సగర,రోహిత్ సగర,గడ్డ పార హరి,గడ్డపార గణేష్,తదితరులు పాల్గొన్నారు



# అణు విద్యుత్ ట్యూబులను తయారుచేసిన ఎన్ ఎఫ్ సి రికార్డు సమయంలో అణు విద్యుత్ ట్యూబ్‌ల తయారీ



**కాప్రా ,వార్త మిర్రర్, సెప్టెంబర్ 29 :** భారత ప్రభుత్వ అణుశక్తి విభాగానికి చెందిన న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ మరో ఘనత సాధించింది. ఎంపీసీఐఎల్ , ఎన్టిపిసి సంయుక్తంగా నిర్మిస్తున్న ఫ్లీట్-మోడ్ 700 మెగావాట్ల పీడన భారజల రియాక్టర్ల పి హెచ్ డబ్ల్యు ఆర్ ఎస్ కోసం కీలకమైన స్టీమ్ జనరేటర్ ( ఎస్ జి) ట్యూబ్‌లను ఎన్ ఎఫ్ సి తయారు చేస్తోంది. గతంలో ఈ ట్యూబ్‌లు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ఇప్పుడు దేశీయ అణు కార్యక్రమం కోసం ఎన్ ఎఫ్ సి ఏకైక సరఫరాదారుగా నిలిచి ఆత్మనిర్భర్ భారతకు బలం చేకూరుస్తోంది. ఈ ట్యూబ్‌లను ఎంపీసీఐఎల్ తన వెండర్ కంపెనీలకు ఉచితంగా అందిస్తుంది.లిరికార్డు సమయంలో తయారీ : మొదట్లో ఒక సెట్ ట్యూబ్‌ల తయారీకి 180 రోజులు (ఏడాదికి 2 సెట్లు) పట్టేది. ఉత్పాదకత, నాణ్యత, రికవరీలో చేసిన అనేక మెరుగుదలలతో ఆ సమయాన్ని ఎన్ ఎఫ్ సి క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. తాజాగా 12వ సెట్ ఎస్ జి ట్యూబ్‌లను కేవలం 81 రోజుల రికార్డు వ్యవధిలో పూర్తి చేసి, సెప్టెంబర్ 28 న ఎన్ పి సి ఐ ఎల్ కు సరఫరా చేసింది. ఎన్ ఎఫ్ సి తయారీ సామర్థ్యం ఎంతగా పెరిగిందో చెబుతుంది.దేశ అణు విద్యుత్ అవసరాలను తీర్చడంలో హైదరాబాద్ ఎన్ ఎఫ్ సి కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్‌లో 1971లో స్థాపించబడిన అను ఇంధన సంస్థ దేశంలోని అన్ని అణు రియాక్టర్లకు ఇంధనాన్ని, కీలక విడిభాగాలను అందిస్తోంది. సామర్థ్యాలను, దేశీయ తయారీ సామర్థ్యాలు మరియు సాంకేతిక నైపుణ్యంతో భారతఈ సరఫరాతో, ఫ్లీట్-మోడ్ కార్యక్రమం కింద మంజూరైన పది రియాక్టర్లలో మూడు రియాక్టర్లకు అవసరమైన ఎస్ జి ట్యూబ్‌ల సరఫరాను ఎన్ ఎఫ్ సి పూర్తి చేసింది. ఇప్పటివరకు, ఎన్ ఎఫ్ సి భారత పౌర అణు విద్యుత్ కార్యక్రమం కోసం ఫ్లీట్-మోడ్ వెలుపల ఉన్న రియాక్టర్లతో సహా సుమారు 58,000 ట్యూబ్‌లను (23 స్టీమ్ జనరేటర్ల కోసం) సరఫరా చేసింది.భారత ప్రధాన మంత్రి ఆకాంక్షించినట్లుగా ఈ ప్రయత్నాలు దేశీయ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి దోహదపడతాయి. 2047 నాటికి 100 జి డబ్ల్యు అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే జాతీయ లక్ష్యానికి మద్దతు ఇస్తాయి.

# వికసిత్ భారత్ కోసం యువత కృషి చేయాలి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుపరిపాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యాపీఠంలో వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా వక్తృత్వ, చిత్రలేఖన పోటీల కన్వీనర్ చేపూరి తేజస్విని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు సాగుతున్నారని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేవకుల రాజు, కార్యదర్శి సాధు మురళీధర్ రెడ్డి,




మున్సిపాలిటీ కన్వీనర్ నరేడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దారి పర్వతాలు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే హుస్సేన్, బీజేవైఎం అధ్యక్షుడు తోడేటి అరవీంద్ రెడ్డి, సామాజిక మాధ్యమాల కన్వీనర్ అంకియార్ సాయి, పాఠశాల సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండూరు గ్రామ పంచాయతీలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం ఏర్పాటు

**కల్వకుర్తి సెప్టెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలో మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందిస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామ సర్పంచ్ ని, పంచాయతీ కార్యదర్శి ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బండేలా రామచంద్రారెడ్డి, కృష్ణ గౌడ్, కల్వకుర్తి కో-కన్వీనర్ రాజశేఖర్, గ్రామ ఉపసర్పంచ్ వెంకటరమణ రెడ్డి, పర్వత్ రెడ్డి, మండల కార్యదర్శి లింగారెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షులు కృష్ణయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పరశురాములు, గ్రామ వార్డు సభ్యులు ప్రసాద్, గ్రామ బూత్ అధ్యక్షులు సాయిబాబు, రామకృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మీ ఇంట్లో జరిగే వేడుకలో వృధా ఖర్చులు మానుకొని....

## - వృద్ధాశ్రమాల్లో ఉన్న వృద్ధులకు ఆసరాగా నిలవాలి..!

## - అనాధ పాఠశాల విద్యార్థుల ఆకలి తీర్చాలి

## - డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



**వనస్థలిపురం మన వార్త ప్రతినిధి**తెలంగాణ రాష్ట్రంలో భాగ్యనగరంలో నివసిస్తున్న ప్రతి ఇంట్లో జరిగే శుభ కార్యాలను, పెద్దల జ్ఞాపకలను, పిల్లల పుట్టి నరోజు వేడుకలను, వృధా ఖర్చులు చేయకుండా ప్రతి ఒక్కరు ఆ సందర్భాలని కృష్ణ గోపాల్ సేవా సమితి వారిని సంప్రదించి ఒక వృద్ధాశ్ర మంలోని వృద్ధులకు, అనాధ పాఠశాల విద్యార్థులకు, నిరుపేద బస్తీ వాసులకు, "మానవసేవే.. మాధవ సేవగా" భావించి వారికి ఒకపూట భోజనం.! లేదా ఉదయం అల్పాహా రాన్ని అంది ంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా అనాథల వృద్ధులకు, అనాధ పాఠశాల విద్యార్థులకు, నిరుపేదల బస్తివాసులకు, మేము నిరంతర సేవగా వారికి ప్రతిరోజు ఒక పూట భోజనాన్ని, అల్పాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. మా సేవలో మీరు కూడా పాల్గొని వారికి ఒక పూట కడు పు నింపే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మాతో చేతులు కలపాలని తెలిపారు

# పర్యావరణాన్ని కాపాడుదాం - విఘ్నేశ్వరుడి నిమజ్జన స్థలాలను పరిశుభ్రం చేద్దాం.!

## బహిరంగ ప్రదేశాలలో చెత్త పడవేయడం సమాజానికి హాని చేయడమే - సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**జాతీయ ఆరోగ్య మిషన్ 'స్వచ్ఛతా హి సేవా 2026' కార్యక్రమం లో భాగంగా తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గ్రామంలో గత రెండు రోజులుగా జరిగిన వినాయక నిమజ్జనాల ఊరేగింపు సందర్భంగా చౌరస్తాలలో, ప్రధాన రహదారి, వీధి రోడ్లపైన , బాణాసంచా చెత్త,పువ్వులు, రంగు కాగితాలు తదితర పేరుకుపోయిన చెత్త ను గ్రామ సిబ్బంది తో శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పరిసరాలను,రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వినాయకుడికి వీడ్కోలు పలికాక ప్లాస్టిక్, చెత్త తదితర వ్యర్థాలను తొలగించడం మనందరి బాధ్యత అని చెత్తను మన పరిసరాల్లో పడవేయకుండా సమీప చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని గ్రామప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలకు నామినేటెడ్ వ్యవస్థ ఉండకూడదు

## - అధ్యక్షులు శ్రీ ఏనుగు ముత్యం రెడ్డి



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి భూపతిపూర్. ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఈ రోజు సంఘ అధ్యక్షులు శ్రీ ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు 2025-26 సంబందించిన వార్షిక నివేదిక సమర్పిం చారు. సంఘం ద్వారా దీర్ఘాకాలిక, స్వల్ప కాలిక ఎరువులను ఈ వార్షిక సంవత్సరంలో 8 కోట్ల 33 లక్షల బిజినెస్ టార్నోవారు జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి మాట్లాడుతూ సహాకార సంఘాలను నామినేటెడ్ వ్యవస్థ ఉండకూడదు అని, రాజకీయ జోక్యం ఉండ దని అన్నారు. సహకార సంఘం యాక్ట్ 1964 ప్రకారం ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే పాలకవర్గం ఎన్నుకోవాలని చెప్తున్నా అధికార కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్టుగా గా వ్యవహారిస్తునది, ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ద్వారానే పరిపా లన సాగాలని, నామినేటెడ్ పాలనతోటి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చేర్మెన్ నాగుల మల్లయ్య, డైరెక్టర్లు కొసరి మహేష్, కొమ్ము గంగరాజం, మల్యాల జలపతి, సంఘ కారిదర్శి రవితేజ, సంఘ సిబ్బంది, సభ్యులు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థిని ఎంపిక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29** ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్ లో అల్లీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న సంకీర్తన అత్యంత ప్రతిభ కనబరిచి అక్టోబర్ 2 వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు వేముల వాడ లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్, పి డి క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని సర్పంచ్ ఎంబారీ గౌతమి–వెంకటేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# గోవుల సంరక్షణ తో చెడు వ్యసనాలు దూరం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29**యువత లో చెడు వ్యసనాలు దూరం చేసేందుకు గోవుల సంరక్షణ అత్యంత ఉపయుక్తంగా ఉంటుందని గో సేవా ఖండ ప్రముఖ్ శ్రీ గద్దె సుమన్ అన్నారు. రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవు యొక్క పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పేడ ల సమ్మేళనం పంచగవ్యంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ లో ప్రధానోపాధ్యాయులు రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గంగ జమున, పద్మజ, నాగరాజు, తిరుమల, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆకుల సంపత్ నియామకం



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29:** భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఆకుల సంపత్ నియ మితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడు జి. కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, మేకల సారంగపాణి, కనకట్ల హరి, కందాడి నాగేశ్వర్ రెడ్డి, సికింద్రాబాద్ అసెంబ్లీ నాయకులతో పాటు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వై. సురేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తికి సంపత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బీజేపీ బలోపేతానికి, నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సంపత్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ పాఠశాలగా భూపతిపూర్ ప్రాథమిక పాఠశాల ఎన్నిక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 29** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ప్రాథమిక పాఠశాలను మండల స్థాయిలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా ఎంపిక చేసి, పాఠశాలకు ప్రోత్సకంగా 10000 నగదు రూపాయలను అందించారు. పాఠశాలలో విద్యాభివృద్ధికి, విద్యార్థుల నూతన చేరికలకు నిరంతరం శ్రమిస్తున్న ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయుల కృషిని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అభినందిస్తూ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారంను అందజేశారు. పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులు తీర్మావెలూరి వేణుగోపాల్, గుర్రం మారుతి, జంగిలి నర్సయ్య, దీకొండ మల్లేశం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, హై స్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఎం ఆర్ సి సిబ్బంది వెంకటేశ్వరరావు, రవీందర్, పంచాయితీ సెక్రటరీ కడకుంట్ల ఆదిత్య రాజ్, కారోబార్ రామస్వామి పాల్గొన్నారు.

# జిల్లా లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టానికి తూట్లు

- అయినా పట్టని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విభాగం అధికారి
- అనుమతి లేకుండానే ఆసుపత్రుల నిర్వాహణ?!
- రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులు
- జిల్లాలో కానరాని అధికారుల తనిఖీలు... మున్నా భాయ్ లది ఇష్టా రాజ్యం



**( మన వార్త మిర్రర్ ప్రతినిధి / రంగా రెడ్డి)** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు నిబంధనలకు పాతర వేస్తున్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (ఐవీడిఎూ) అధికారి నిద్రమత్తు వీడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అనుమతులు లేకుండానే ఆసుపత్రుల నిర్వహణ?!**

తగిన అర్హతలు లేని వైద్యులు, రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన ఆస్పత్రులు జిల్లాలో పెద్ద సంఖ్యలో కొనసాగుతున్నాయి . అయినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అటువైపు కన్నెత్తి చూసే సాహసాన్ని చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారన్నది అంతుచిక్కడం లేదు. చార్జీల జాబితా గాల్లోనే: ప్రతి ఆస్పత్రిలో చికిత్సలు, పరీక్షల చార్జీల పట్టికను ప్రదర్శించాలనే నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క ఆసుపత్రి లో ఈ నిబంధనను నిర్వాహకులు పాటించడం లేదు. అయినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది.

**అత్యవసర చికిత్సలో నిర్లక్ష్యం... ముందస్తు డిపాజిట్ ల కోసం బలవంతం:**

రోగులకు ప్రథమ చికిత్స అందించకుండా, చికిత్స కోసం ముందస్తుగా డబ్బు డిపాజిట్ల కోసం రోగుల బంధువులను ఆసుపత్రుల యాజమాన్యాలు వేధించడం సర్వసాధారణమైంది.

పారామెడికల్, ల్యాబ్ టెక్నీషియన్లుగా శిక్షణ లేని వారిని నియమించుకుని పరీక్షల నివేదికలను ఇష్టం వచ్చినట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారుల మౌనం.. కాసుల వేటలో ఆసుపత్రుల యాజమాన్యాలు ?**

జిల్లా వ్యాప్తంగా అక్రమ ఆస్పత్రులు యథేచ్ఛగా నడుస్తున్నా జిల్లా వైద్య విభాగం అధికారి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పేరుకే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, మామూళ్ల మత్తులో అధికారులు కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.?తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులపై సమగ్ర విచారణ జరిపి, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**వైద్యమా.. వ్యాపారమా?:**

రంగారెడ్డి జిల్లాలో రూ. లక్షలు పిండుతున్న కార్పొరేట్ ఆస్పత్రులు రంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు లాభార్జనే ధ్యేయంగా మారి రోగుల నుంచి రూ. లక్షలు వసూలు చేస్తూ వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశాయి.?సామాన్యుల ప్రాణ భయాన్ని ఆసరాగా చేసుకుని అనవసరమైన ల్యాబ్ పరీక్షలు, ఐసీయూ అడ్మిషన్లు, అధిక ధరల మందుల బిల్లులతో నిలువునా దోచేస్తున్నారు. ప్రాణాలను కాపాడాల్సిన ఆస్పత్రులు వ్యాపార కేంద్రాలుగా మారడంపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండటంతో, ప్రభుత్వం వెంటనే క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని కఠినంగా అమలు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రైవేటు ఆస్పత్రులపై**
**పర్యవేక్షణ లోపం... ఆసుపత్రులకు వరంలిలి**

రంగా రెడ్డి జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (ఐవీఎూ) అధికారుల పర్యవేక్షణ లోపం తీవ్రస్థాయికి చేరింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన ఆకస్మిక తనిఖీలను అధికారులు పక్కనబెట్టడంతో, ప్రైవేటు యాజమాన్యాలు రోగుల నుంచి వేలల్లో ఫీజులు, అనవసర పరీక్షల పేరిట విపరీతంగా డబ్బులు గుంజుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టి, బాధ్యులైన ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్పత్రి తప్పనిసరిగా జిల్లా వైద్యారోగ్య శాఖ వద్ద రిజిస్ట్రేషన్ పొందాలి. అలాగే అందుబాటులో ఉన్న సేవలు, వాటికి వసూలు చేసే ఫీజుల వివరాల ధరల పట్టికను రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం, అర్హత కలిగిన డాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బందిని మాత్రమే నియమించడం నిబంధనల ప్రకారం విధిగా పాటించాలి.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్

- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కంచె ఐలయ్య అధ్యక్షతన భారీ సమావేశం....
-బహుజన వీరుడు దొడ్డి కొమురయ్య పేరుతోనే మామునూరు ఎయిర్ పోర్టు.... బండమీది వెంకటేష్ డిమాండ్



**వార్త మిర్రర్ శంకర్ పల్లి/ సెప్టెంబర్ 29 :**తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తొలి తూటాగా నిలిచిన అమరవీరుడు, బహుజన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పేరును వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు పెట్టాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం భారీ సమావేశం నిర్వహించారు.ప్రపంచ ప్రఖ్యాత రచ యిత, సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ కంచె ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నా యకులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ బి.సీ సంక్షేమ సంఘం మరియు శంకర్ పల్లి మండల బి. సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని తన మద్దతును ప్రకటించారు.1946 లో కడవెండి గ్రామంలో భూస్వాముల ఆగడాలకు, నిజాం సైన్యం దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి అవ ంరుడైన తొలి తెలంగాణ బిడ్డ దొడ్డి కొమురయ్య. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరిలూదిన మహనీయుడు. అలాంటి మహనీయుడి పేరు చరిత్ర పుటల్లోనే మిగిలిపోకుండా భావితరాలకు గుర్తుండేలా ఎయిర్‌పోర్టుకు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ...తెలంగాణ వస్తే బహుజనులకు న్యా యం జరుగుతుందని అందరూ ఆశించారని, కానీ ఇప్పటికీ అగ్రవర్ణాల పేర్లే అన్ని చోట్ల పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టు అనే ది ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, దానికి ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డ కోసం ప్రాణం ఇచ్చిన కొమురయ్య పేరు పెడితేనే నిజమైన తెలంగాణ స్ఫూర్తి నిలుస్తుందని అన్నారు.చేవెళ్ల బి.సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీలకు పెద్దపీట వేయాలని. మామునూరు ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెడితే బీసీ, బహుజన వర్గాల్లో ప్రభుత్వానికి మరింత ఆదరణ పెరుగుతుంది. చేవెళ్ల నియోజకవర్గంలోని బీసీ బిడ్డలందరి తరపున మేము ఈ డిమాండ్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. వెంటనే ప్రభుత్వం జీవో విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు.త్వరలోనే ముఖ్యమంత్రిని, రవాణా శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తామని, అవసరమైతే వరంగల్ లో పెద్ద ఎత్తున పాదయాత్ర, సభ నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో వార్డు అధికారులకు ప్రత్యేక శిక్షణ

**సికింద్రాబాద్, వార్తా మిర్రర్, సెప్టెంబర్ 29**: రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు వార్డు అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలోని 40 మున్సిపాలిటీలకు చెందిన వార్డు అధికారుల కోసం మూడు రోజుల సామర్థ్య పెంపుదల శిక్షణ మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్‌సియుఇఎస్‌లో ప్రారంభమైంది. సిడిఎంఏ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐయుఎం) సమన్వయంతో అక్టోబర్ 1 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది.మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి మార్గదర్శకత్వంలో క్షేత్రస్థాయి సిబ్బంది సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా శిక్షణ నిర్వహిస్తున్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ 2.0, వ్యర్థాల విభజన, సేకరణ, మార్గ ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, వ్యర్థాల శుద్ధి, వనరుల పునరుద్ధరణ, మలబురద--సెప్టేజ్ నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నారు.పారిశుధ్య కార్మికుల భద్రత, జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ, డిజిటల్ వేదికలు, డాష్‌బోర్డుల వినియోగంపై కూడా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి పురపాలక సంఘానికి అనుగుణంగా వార్డు స్థాయి పారిశుధ్య అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేలా అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు.రాష్ట్రంలోని 132 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న వార్డు అధికారులకు విడతల వారీగా శిక్షణ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ప్రారంభమైన రెండో విడతలో 40 మంది వార్డు అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌సియుఇఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ నాగేష్, ఆర్‌డీఎంఏ జె. శ్రీనివాసరావు, ఎన్‌ఐయుఎం డైరెక్టర్ వి. వేణుగోపాల్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు

## - ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29:** రహదారి ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రతపై అవగాహన కల్పించేందుకు ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీసులు మాణికేశ్వరి నగర్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. ఆటోలు, క్యాబ్‌లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, ప్రయాణికుల భద్రతకు అత్యం త ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించవద్దని, వాహనాన్ని నడిపేటప్పుడు రహదారిపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సుమారు 40 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ తమతో పాటు ప్రయాణికులు, ఇతర రహదారి వినియోగదారుల భద్రతకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

## -ముఖ్యఅతిథిగా హాజరైన వనస్థలిపురం సిఐ ఎస్ రవి బాబు



**ఎల్బీనగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**హైదరాబాద్ మహానగరంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నటువంటి ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం లోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 35వ పగడపు బ్రహ్మోత్సవాలను వచ్చే నెల అక్టోబర్ 12 నుంచి 21వ తేదీవరకు నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మెన్ కె.లక్ష్మయ్య తెలిపారు. సోమవారం వనస్థలిపురం లోని దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి వనస్థలిపురం సీఐ ఎస్ రవిబాబు, దేవస్థానం గౌరవ చైర్మెన్ రంగినేని వెంకట్రావు, చైర్మెన్ కె.లక్ష్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 35వ పగడపు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పకడ్బంద్ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారి దర్శనం, తీర్థ ప్రసాదాలు, ప్రత్యేకమైనటువంటి ఊరేగిం‌పు, పల్లకి సేవ తదితర కార్యక్రమాలను వేద పండితుల మంత్రంతో నిర్వహించనున్నామని వారు తెలియజేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ భద్రతా చర్యలను చేపట్టి, ప్రధానంగా మఫ్టీ పోలీసులు సైతం అందుబాటులో ఉంచుతామని సిఐ రవిబాబు పేరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాధికారి అరవింద్ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ పి.సత్యనారాయణ, కో-చైర్మెన్లు కేఎల్ గణపతి, యు.అనుకుమార్, వైస్ చైర్మెన్ బీవీ పాపారావు, కోశాధికారి కే.శ్రీధర్, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైరల్ ఇన్ఫెక్షన్లతో నాడీ సంబంధిత వ్యాధుల ముప్పు?



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29:** ఇన్‌ఫ్లుయెంజా, కొవిడ్-19 వంటి వైరస్ ఇన్ఫెక్షన్లకు పార్కిన్సన్ వంటి న్యూరోడిజెనరేటివ్ వ్యాధుల ముప్పు పెరగడానికి సంబంధం ఉందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ సంబంధానికి దారితీసే పరమాణు స్థాయి ప్రక్రియలు ఇప్పటివరకు స్పష్టంగా తెలియలేదు. ఆర్ఎన్ఏను జన్యు పదార్థంగా ఉపయోగించే వైరస్‌లైన ఇన్‌ఫ్లుయెంజా, కొవిడ్-19 ఇన్ఫెక్షన్లు మెదడులో మార్పులకు ఎలా కారణమవుతున్నాయన్న అంశంపై హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీకి చెందిన డాక్టర్ స్వస్తి రాయ్‌చౌధురి ప్రయోగశాల పరిశోధన నిర్వహించింది.'సెల్ రిపోర్ట్స్'లో ప్రచురితమైన ఈ అధ్యయనం.. వైరస్ ఇన్ఫెక్షన్లు న్యూరోడిజెనరేషన్‌కు దారితీసే పరమాణు మార్పులను గుర్తించడంతో పాటు, ఈ నష్టాన్ని అడ్డుకునే సహజ రక్షణ వ్యవస్థను కూడా వెల్లడించింది.న్యూరోడి జెనరేటివ్ వ్యాధుల్లో మెదడులో ప్రొటీన్లు ఒకదానితో ఒకటి కలిసిపోయి అసాధారణ సముదాయాలుగా ఏర్పడే అమైలాయిడ్ నిల్వలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నాడీకణాల మధ్య సమాచార ప్రసారాన్ని అడ్డుకోవడంతో వాటి పనితీరు దెబ్బతింటుంది. పార్కిన్సన్ వ్యాధిలో కనిపించే ప్రధాన ప్రొటీన్లలో ఆల్ఫా-సైన్యూక్లిన్ ఒకటి. ఇది మెదడులో అమైలాయిడ్ సముదాయాలను ఏర్పరుస్తుంది.ఆర్ఎన్ఏ వైరస్‌లు తమ జన్యు పదార్థాన్ని ప్రత్యేక ద్వితీయ నిర్మాణాలుగా మడతపెడతాయి. వీటిని ఆర్ఎన్ఏ జీ-క్వాడ్రుప్లెక్స్‌లు అంటారు. వైరస్ కణాల్లోకి ప్రవేశించినప్పుడు ఈ నిర్మాణాలు ఆల్ఫా-సైన్యూక్లిన్‌తో అనుసంధానమై అమైలాయిడ్ సముదాయాల ఏర్పాటును వేగవంతం చేస్తాయని పరిశోధనలో తేలింది. ఇది పార్కిన్సన్ వ్యాధికి సంబంధించిన ముఖ్య లక్షణంగా గుర్తించబడింది.అయితే వైరస్ ఇన్ఫె క్షన్‌ను ఎదుర్కొనేందుకు కణాల్లో సహజ రక్షణ వ్యవస్థ కూడా ఉందని పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా కణ కేంద్రకంలో ఉండే డీడీఎక్స్39ఏ అనే హెలికేజ్ ప్రొటీన్ ఇన్ఫెక్షన్ సమయంలో సైటోప్లాజంలోకి విడుదలై ఆల్ఫా-సైన్యూక్లిన్, వైరల్ ఆర్ఎన్ఏ నిర్మాణాలతో అనుసంధానమవుతుంది. తద్వారా వైరస్ ఆర్ఎన్ఏ నిర్మాణాలు విడిపోవడంతో వైరస్ వృద్ధి తగ్గుతుంది. అదే సమయంలో వైరల్ ఆర్ఎన్ఏ ద్వితీయ నిర్మాణాన్ని విడదీయడం వల్ల ఆల్ఫా-సైన్యూక్లిన్ అమైలాయిడ్ ఏర్పడే ప్రక్రియ కూడా మందగిస్తుంది.కణాల్లోని పరమాణు చర్యల మధ్య సమతుల్యత కీలకమని డాక్టర్ రాయ్‌చౌధురి తెలిపారు. వైరస్‌ను అడ్డుకునే రక్షణ వ్యవస్థ ఉన్నప్పటికీ కొన్ని పరిస్థితుల్లో ఇతర చర్యలు పైచేయి సాధించి అమైలాయిడ్ ఏర్పడటాన్ని వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి వైరల్ ఇన్ఫెక్షన్ న్యూరోడిజెనరేటివ్ వ్యాధులకు దారితీయకపోయినా, వైరస్‌కు పదేపదే గురికావడం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు.వైరల్ ఇన్ఫెక్షన్ పార్కిన్సన్ వ్యాధికి ఏళ్ల ముందే దాని బీజాన్ని ఎలా వేస్తుందన్న అంశంపై మరింత లోతైన పరిశోధనను డాక్టర్ రాయ్‌చౌధురి బృందం కొనసాగిస్తోంది.



# పిలాయిపల్లి కాల్వ ద్వారా చెరువులు నింపాలి

## - పీఏసీఎస్ ఛైర్మన్ ఈడ్దుల మస్తాన్‌బాబు

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 29** పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీటి కోసం గ్రామాల్లోని అన్ని చెరువులను నింపాలని చౌటుప్పల్ సింగిల్‌విండో ఛైర్మన్ ఈడ్దుల మస్తాన్‌బాబుయాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆ సంఘం కార్యాలయంలో ఛైర్మన్ మస్తాన్‌బాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి వై.రమేశ్ అంచనా ఆదాయాలు, జమాఖర్చులను చదివి వినిపించారు. పలు తీర్మాణాలు చేశారు. యూరియా కాంప్లెక్స్ ఎరువులను యాప్‌ల ద్వారా కాకుండా డైరెక్టుగా అమ్మాలని, యూరియా లారీ ట్రాన్స్ పోర్టును గతంలోలా కేంద్ర ప్రభుత్వమే భరించాలని, ఎల్‌నినో ప్రభావం వల్ల చౌటుప్పల్ మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. ముందస్తు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వాటిని శుభ్రపర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వైస్‌ఛైర్మన్ పర్నె శివారెడ్డి, డైరెక్టర్లు బొబ్బిళ్ల రాజేందర్, నల్ల నరేందర్‌రెడ్డి, జక్కిడి వెంకట్‌రెడ్డి, రావుల స్వామి, ఎర్ర పెంటయ్య, పానుగోతు లచ్చీరామ్, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్‌రెడ్డి, బత్తుల శ్రీహరి, కార్పొరేటీవ్ అసిస్టెంట్ రిజిస్టార్ కె.సురేశ్, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ చీరిక సంజీవరెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ బూర్గు కృష్ణారెడ్డి, ఆందోల్ మైసమ్మ ఛైర్మన్ కె.అశ్విన్‌రెడ్డి, మార్కెట్‌డైరెక్టర్లు చిమ్ముల వెంకట్‌రెడ్డి, ఢిల్లీ చంద్రకళ, కరంటోతు శంకర్‌నాయక్, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లి పోలీసుల అత్యుత్సాహం - ప్రెస్ వాహనాలకు కూడా చలాన్లు




**వార్త మిర్రర్ సెప్టెంబర్ 29/ శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని జర్నలిస్టుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు, బండిపైన స్పష్టంగా ( ప్రెస్ )అని రాసి ఉన్నా కూడా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా చలాన్లు వేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. వార్తల సేకరణ కోసం, ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం రోడ్డుపై తిరుగుతున్న పాత్రికేయుల వాహనాలను ఆపి, కనీసం ఐడీ కార్డు కూడా చూడకుండా ఫోటోలు తీసి చలాన్లు వేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ప్రెస్ అని ఉంటేనే నిబంధనల ప్రకారం మినహాయింపు ఇవ్వాలి, కానీ శంకర్‌పల్లి పోలీసులు మాత్రం కావాలనే టార్గెట్ పెట్టుకుని చలాన్లు వేస్తున్నారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమే" అని స్థానిక జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి, ప్రెస్ వాహనాల పట్ల ఇలా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ చలాన్లను వెంటనే రద్దు చేయాలని శంకర్ పల్లి జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేస్తోంది.

# న్యూసెన్స్ చేసిన ముగ్గురికి స్వచ్ఛభారత్ పనిష్మెంట్

## - మేడిపల్లి పోలీసుల కేసు.. కోర్టు ఆదేశాలతో గంటపాటు పారిశుధ్య సేవలు




**బోడుప్పల్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29:** బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురు యువకులకు కోర్టు స్వచ్ఛభారత్ పనిష్మెంట్ విధించింది. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో న్యూసెన్స్‌కు పాల్పడిన ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి ముగ్గురితో గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య పనులు చేయించాలని ఆదేశించారు.ఈ నెల 24న బి. వంశీ (20), తండ్రి కృష్ణ, వి. అరవింద్ (21), తండ్రి అంజయ్య న్యూసెన్స్‌కు పాల్పడినట్లు పోలీసులు కేసులు నమోదు చేశారు. అలాగే ఈ నెల 27న ఐ. శ్రీయన్ష్ (20), తండ్రి కుమార్‌పై న్యూసెన్స్ కేసు నమోదైంది. ముగ్గురినీ కోర్టు ముందు హాజరుపరచగా న్యాయమూర్తి గంటపాటు స్వచ్ఛభారత్ పనులు చేయాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా న్యూసెన్స్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని మేడిపల్లి పోలీసులు హెచ్చరించారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

# గుండె ఆరోగ్యంపై అవగాహన అవసరం

## - తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 29:** ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి కారణంగా గుండె సంబంధిత సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో ప్రజలు, రోగులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్, సీఎంఓ డాక్టర్ శైలజా మూర్తి మాట్లాడుతూ గుండె ఆరోగ్య పరిరక్షణలో చికిత్స కంటే నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా గుండె సంబంధిత అనారోగ్యాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా యోగా చేయాలని, ఉప్పు, నూనె వినియోగాన్ని తగ్గించి సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. పొగతాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.గుండె జబ్బులను ముందుగానే గుర్తించి నివారించే విధానాలతో పాటు వ్యాధి సోకినప్పుడు అందుబాటులో ఉన్న అధునాతన చికిత్సా విధానాలపై ఆమె వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ అడ్మిన్ డాక్టర్ శ్రీనివాస్, కార్డియాలజిస్టులు డాక్టర్ రేణుక, డాక్టర్ రామ్మోహన్, పలువురు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.